ప్రజాశక్తి

ఆదివారం 29 అక్టోబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



ఆందోళన నిర్వహిస్తున్న రైతులు

సాగునీటి కోసం రైతుల ఆందోళన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పంటలకు సాగు నీరందించాలని కోరుతూ రైతు, కౌలు రైత సంఘాల ఆధ్వర్యంలో ఉప్పుగుండూరు, చిన్నగంజాం మధ్య ఉన్న కొమ్ముమూరు కాలువ వద్ద రైతులు శనివారం ఆందోళన నిర్వహించారు. కొమ్ముమూరు మట్టిగుంట పంపింగ్ షెడ్డు పరిధిలోని మాగాణి భూముల్లో ఇటీవల వరి నాట్లు వేశారు. నీరలేక మాగాణి భూముల్లో నెర్రెలు వస్తున్నాయి. దీంతో సాగునీరు అందించి పంటలను కాపాడాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ జులైలో తొలకరితో పాటు కాలువలో నీరు రావడంతో రైతులు వరినాట్లు వేసినట్లు తెలిపారు. ఈపాటికే ఎకరానికి రూ.25 వేల వరకూ ఖర్చు చేసారన్నారు. ప్రస్తుతం నీరు లేక పూరు ఎండు మొఖం పడుతున్నట్లు తెలిపారు. దీంతో ఏమి చేయాలో పాలు పోక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో రోడ్డు ఎక్కాల్సి వచ్చిందన్నారు ఈ నేపథ్యంలో పట్టిసీమ, పులిచింతల నుంచి నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల ఆందోళన గురించి చరవాణి ద్వారా తెలుసుకున్న ఇరిగేషన్ ఇఇ స్పందిస్తూ సోమవారం నాటికి నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం నాటికి నీరు విడుదల చేయక పోతే మంగళవారం నుంచి రాస్తారోకో చేస్తామని రైతులు హెచ్చరించారు. అనంతరం ఆందోళనను విరమించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి జి.బసవపున్నయ్య, జి.సతీష్ ,నల్లూరి భాస్కరరావు, మచ్చాని సుబ్బారావు, జాగర్లమూడి సాయి ప్రసాదు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చినుకు రాలదు.. చింత తీరదు..

- మిర్చి రైతులను వెంటాడుతున్న నీటి కొరత
- నెర్రెలిస్తున్న భూములు
- పంటలను కాపాడుకొనేందుకు అన్నదాతల ఇక్కట్లు



నీరు లేక ఎండుతున్న మిర్చి మొక్కలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

చినుకు జాడా కనిపించడం లేదు. రైతులకు నీటి చింత తీరడం లేదు. పంటలను కాపాడుకొనేందుకు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. రైతులను తీవ్ర వర్షాభావ పరిస్థితులు వెంటాడుతున్నాయి. నదులు, డ్యామ్‌లు, కుంటల్లో నీరు లేక పోవడంతో పంటలను కాపాడుకొనేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాగార్జున సాగర్ ఆయకట్టు చివరి భూములు కావటంతో మెట్ట పంటలపైనే రైతులు ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిర్చి, పత్తి, మొక్కజొన్న, వైట్ బర్లీ పొగాకు సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. మిర్చి పంట వేసి రెండు నెలలైనప్పటికి వర్షాలు లేకపోవటంతో రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్నారు. కాలువ వెంట ఉన్న పొలాల్లో వరి కూడా అక్కడక్కడా సాగు చేశారు. నీరు లేక భూములు నెర్రలు బారాయి. మిర్చి సాగు చేసిన రైతులు ఈ ఏడాది నీళ్లు రావని ప్రభుత్వం తేల్చటంతో శనగ, వైట్ బర్లీ సాగుపై ఆసక్తి చూపుతున్నారు. గత రెండు నెలలుగా ఎండాకాలాన్ని తలపిస్తున్న ఎండలకు పైర్లు వడలి పోతున్నాయి. కరువు ముందుగానే వచ్చిందా అన్న చందంగా ఉంది ఆయకట్టు చివరి భూముల రైతుల పరిస్థితి. పదేళ్లలో ఎన్నడూ లేనంత తీవ్ర వర్షాభావ పరిస్థితులు అన్నదాతలను వెంటాడుతున్నాయి. మండలంలో ఏ గ్రామంలో చూసినా రైతులు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు చేయు ప్రయత్నం లేదు. కొందరు కాలువలు, కుంటలలో అడుగంటిన బురద నీటినే మోటర్లు, డీజిల్ ఇంజిన్ల సహాయంతో కిలోమీటర్ల మేర పైపులైన్లు వేసి తరలిస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు నీరు పెట్టుకొనేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందు రైతులు ఆవేదన చెందుతున్నారు. వేలాది ఎకరాల్లో సాగు చేసిన వరి, పొగాకు, మిర్చి పంటలు నీరందక ఎండిపోతున్నాయి. ఈ ఏడాది వర్షాలు కురవక వేసిన పంటలకు నీరందక పంట చేతికి రాకపోతే వ్యవసాయ ఆధారిత కుటుంబాలు కుటుంబ పోషణ ▶ 2లో



నీరు లేక నెర్రెలిచ్చిన వరి చేను

పేదల సంక్షేమమే ధ్యేయం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు

ప్రజాశక్తి - బాపట్ల

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు తెలిపారు. పదికాలాల ముందు చూపుతో ఆలోచించి నిర్ణయాలు తీసు కుంటున్న ఏకైక వ్యక్తి సిఎం జగన్ అని ఆయన పేర్కొన్నారు. వైసిపి సామాజిక సాధికారిత యాత్రలో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. సభలో మోపిదేవి మాట్లా డారు. గడప గడపకూ వైసిపి ప్రభుత్వం వెళ్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. గతంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వినియోగించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జగన్‌మోహన్‌రెడ్డి బలహీనవర్గాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.



సామాజిక సాధికారిత యాత్రలో పాల్గొన్న వైసిపి నేతలు

మళ్లీ గెలిచేది జగనే : మత్రి జోగిరమేష్

ఎన్నిపార్టీలు పొత్తులు పెట్టుకున్న మళ్లీ గెలిచేది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని మంత్రి జోగి రమేష్ తెలిపారు. వైసిపి సామాజిక సాధికారిత బస్సుయాత్ర చేపడితే నారా లోకేష్ అది గాలి యాత్ర అంటూ చులకనగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇది గాలి యాత్ర కాదుని దండయాత్ర అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. బీసీ, ఎస్టీలను తేలిక చేసి మాట్లాడుతున్న లోకేష్‌కు గుణపాఠం చెప్పాలన్నారు.

మళ్లీ జగనన్నే కావాలి : ఎంపీ సురేష్

అమరావతి పేరుతో చంద్రబాబు కుంభకోణం చేస్తే.. జగనన్న పేదల కోసం ఇళ్ల పట్టాలు ఇచ్చారని బాపట్ల ఎంపీ నందిగాం సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం మళ్లీ జగన్ ప్రభుత్వమే కావాలన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల వైసీపీ అడ్డా అని. ఇక్కడ రఘుపతిని కొనగలిగే వాడుగాని, ఓడించగలిగే వారు ఎవరూ లేడని పేర్కొన్నారు. పేదల గుండె చప్పుడు జగన్ మోహన్ రెడ్డి అని, జగనన్న తోనే సామాజిక విప్లవం సాధ్యమన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ చంద్రబాబువి మోసపూరిత రాజకీయాలన్నారు. ఎంపీ విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సాధికారత సభలో ఆయా వర్గాలు మాత్రమే ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు-2 ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, బాపట్ల ఎంపిపి చిన్నపోతుల హరిబాబు, ఎఎంసి చైర్మన్ డి.సీతారామిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రసన్న కుమార్

8న విద్యాసంస్థల బంద్

జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విశాఖ ఉక్కు పరిరక్షణ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, జిల్లా యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటికి శాశ్వత భవనాలు నిర్మించాలని కోరుతూ నవంబర్ 8న నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్‌లో విద్యార్థులు, యువకులు పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కె. ప్రసన్న కుమార్ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలోని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసి మరోసారి ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ వైఖరిని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రశ్నించకపోగా , బిజెపికి సానుకూలంగా వ్యవహరించడం దారుణమైన చర్య అని తెలిపారు. ఈ వైఖరిని ఖండిస్తూ విశాఖ ఉక్కు ఉద్యమం ప్రారంభించి 1000 రోజులైన సందర్భంగా నవంబర్8న బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఏర్పాటైన పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించ ▶ 2లో

చినుకు రాలదు.. చింత తీరదు..

(మొదటిపేజీ తరువాయి)

ఎలా సాగించాలని రైతులు వాపోతున్నారు. ప్రభు త్వం పంటలకు నీరు అందించి తక్షణ పెట్టుబడి సహాయం చేయాలని కోరుతున్నారు.

నీరు లేక అల్లాడిపోతున్నాం

కన్నెగంటి నాగేశ్వరరావు, కౌలు రైతు, పావులూరు

ఒకటిన్నర ఎకరాల్లో మిర్చి సాగు చేశా. ఎకరాకు రూ 20 వేల కౌలు తీసుకొని మిర్చి సాగు చేశాను. ఇప్పటికి 3సార్లు బలం మందు కొట్టా. నాట్లు, మందులకు, కౌలుకు ఇప్పటికీ రూ.50వేల ఖర్చయింది. చుక్క నీరులేదు. వర్షం లేదు. ట్యాంకర్లు ద్వారా నీటిని కొనుగోలు చేసి పంటను తడపాల్సి వస్తుంది. ట్యాంకర్ నీటికి రూ.400 ఖర్చవుతుంది. ఎకరానికి 30 ట్యాంకర్ల నీరు ఓ తడికి సరిపోతుంది. 30 ట్యాంకర్లు అంటే కనీసం రూ.12 వేల వరకూ ఖర్చవుతుంది. అయినా పంట చేతికి వస్తుందనే దీమా కనిపించడం లేదు.

8న విద్యాసంస్థల బంద్

(మొదటిపేజీ తరువాయి)

లేదన్నారు. ట్రిపుల్ ఐటి కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆయా డిమాండ్ల సాధకు నవంబర్ 8న నిర్వహిస్తున్న విద్యా సంస్థల బంద్‌కు ప్రైవేట్ యాజమాన్యాలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె విజయ్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చియ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్ రాజశేఖర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గులాం హుస్సేన్, ఎపి విద్యార్థి జెఎసి అధ్యక్షుడు ఆర్ జగదీష్, పివైఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగరాజు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా విషజ్వరాలు, ఇతర వ్యాధుల బారి నుంచి విముక్తి పొందుతామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని కోరారు. మన ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోలేకపోతే సూక్ష్మజీవులు పెరిగి అంటూ రోగాలు వచ్చే ప్రమాదం ఉంటుందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగ ఉంచుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అలాగే వార్డులో పిచ్చిచెట్లు, చిల్లచెట్లు పెరిగి ఉండటంతో దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వస్తాయన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని మున్సిపల్ కార్మికుల చేత శుభ్రం చేయించమని మున్సిపల్ శానిటరీ సిబ్బందికి సూచించారు. చెత్తను ఖాళీ ప్రదేశాలలో కాలువలలో వేయకుండా ప్రతిరోజూ ఇండ్ల ముందుకు వచ్చే కార్మికులకు అందజేయాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, కౌన్సిలర్ రిజ్వానా ఖాలక్, స్థానిక నాయకులు నాయబ్ రసూల్, మన్సూర్, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

19లోపు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలో 18 సంవత్సరాలు నిండినవారు డిసెంబర్ 19వ తేదీలోపు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె ప్రవీణ్ కుమార్ తెలిపారు. అర్హులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిని డిసెంబర్ 26వ తేదీలోపు పరిశీలించి 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు. అర్హులైనవారు వెంటనే ఓటు కోసం బూత్‌లెవెల్ అధికారుల వద్ద, తమ పరిధిలోని సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు ఫారాలను ఉచితంగా అందజేస్తారన్నారు. అర్హత ఉండి ఓటు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:40/2023

గంగిరెడ్డి ఓబులమ్మ ... వాది

వర్సెస్

ముతకపల్లె సంజీవరెడ్డి ..... ప్రతివాది

టు,
ముతకపల్లె సంజీవరెడ్డి
తండ్రి: లేట్ సుబ్బారెడ్డి, జంగంగుంట్ల గ్రామం
కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసియున్నారు. దావా సమనులు పలు మార్లు పంపిననూ ముట్టని కారణంగా పేపరు ప్రకటన ద్వారా సమనులు జారీ చేయడమైనది. సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ: 10-11-2023న వాయిదా ఉన్నది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10:30 గంటలకు స్వయముగా లేదా నీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను తీర్మానించెదరు.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 10-11-2023

గెల్లి చౌడేశ్వరరావు
న్యాయవాది, మార్కాపురం.
సెల్: 9985009542.

పబ్లిక్ నోటీసు

ప్రకాశం జిల్లా, మార్కాపురం టౌన్ కాపురస్తుడు 1. కంచర్ల శివమురళీకృష్ణ తండ్రి: చెన్నకేశయ్య, 2.ఓరుగంటి ఆదినారాయణ తండ్రి: వెంకటేశ్వర్లు మరియు మార్కాపురం మండలం దరిమడుగు గ్రామ కాపురస్తుడు జవ్వాజి విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి: భాస్కరరెడ్డి అనువారు తెలియజేయు పబ్లిక్ నోటీసు.

మేము మార్కాపురం పట్టణం సర్వే నెం: 299/2సిలో ఎ॥ 1.08 సెంట్లు భూమిని కంభం మండలం రావిపాడు గ్రామ కాపురస్తుడు ఆకుల గాలెయ్య తండ్రి: చెన్నయ్య వద్ద మేము డాక్యుమెంట్ నెం: 192/2022, డాక్యుమెంట్ నెం: 193/2022, డాక్యుమెంట్ నెం: 198/22, డాక్యుమెంట్ నెం: 195/2022, డాక్యుమెంట్ నెం: 196/2022, డాక్యుమెంట్ నెం: డాక్యుమెంట్ నెం: 198/2022, డాక్యుమెంట్ నెం: 227/2022, డాక్యుమెంట్ నెం: 228/2022, డాక్యుమెంట్ నెం: 229/2022, డాక్యుమెంట్ నెం: 230/2022, డాక్యుమెంట్ నెం: 256/2022, డాక్యుమెంట్ నెం: 257/2022, డాక్యుమెంట్ నెం: 258/2022 నెంబర్ల క్రింద యర్రగొండపాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ దస్తావేజులు పొంది సదరు స్థలమునకు మేము స్వాధీన అనుభవంలో ఉన్నాము. మా స్థలాలకు సంబంధించి మేము మున్సిపాలిటీకి పన్నులు చెల్లించి రశీదులు పొందియున్నాము. దరిమిలా మార్కాపురం పట్టణ కాపురస్తుడైన రామడుగు వెంకటరమేష్ తండ్రి: బాలకోటేశ్వరరావు అను అతను రాజకీయ పలుకుబడితో మేము విక్రయించుకున్న హౌస్ ప్లాట్‌ల స్థలమునకు పట్టాదారు పాస్ పుస్తకము పొందవలెనని తప్పుడు విషయముతో మార్కాపురం సబ్ కలెక్టర్ వద్ద అర్జీ దాఖలు చేయగా సదరు అర్జీని ఉభయ పార్టీల వాదనలు పరిశీలించి, ఈ విషయాలపై మార్కాపురం సివిల్ కోర్టు ద్వారా తేల్చుకోవలసినదిగా సబ్ కలెక్టర్ ఆర్‌సిఎ 229/2023 నెంబర్ క్రింద 1-6-23వ తేదీన ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు రామడుగు వెంకట రమేష్ మార్కాపురం పురపాలక సంఘానికి సదరు భూమి తగాదా పరిష్కారము గురించి అర్జీ పెట్టగా మార్కాపురం పురపాలక సంఘం కమిషనర్ గారు 14-6-2023వ తేదీన ఆర్‌సి నెం: 985/2023/02 నెంబర్ క్రింద సివిల్ కోర్టు ద్వారా పరిష్కారము చేసుకోవలసినదిగా ఆర్డర్ ఇచ్చియున్నారు.

సదరు స్థలం గురించి మార్కాపురం 6వ అదనపు జిల్లా కోర్టులో ఓ.ఎస్ 17/2022 నెంబరు క్రింద పంపకం నిమిత్తం ఆకుల చెన్నమ్మ వగైరాలు కోర్టులో దావా దాఖలు చేసినారు. సదరు దావాలో మమ్ములను కూడా ప్రతివాదులుగా చేర్చడమైనది. సదరు దావా పెండింగ్‌లో ఉన్నది. యిట్టి పరిస్థితిలో రామడుగు వెంకటరమేష్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అమరావతిలో ఈ స్థలం గురించి రిట్ పిటీషన్‌లు దాఖలు చేసియున్నారు. డబ్ల్యుపి-23665/2023, డబ్ల్యుపి-9076/2023, డబ్ల్యుపి-16832/2023, డబ్ల్యుపి-16835/2023 సదరు పిటీషనులో మేము కూడా వాదన చేయుచున్నాము. సదరు పిటీషన్లు కూడా పై కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఇది కేవలం సివిల్ వాద్యము అయి ఉండగా ఏదో విధంగా మమ్ములను బాధపెట్టవలననే ఉద్దేశ్యముతో తప్పుడు సమాచారంతో పై కోర్టు వ్యవహారములను కనపరచకుండా, జిల్లా అధికారులను, (జిల్లా కలెక్టర్, జిల్లా రిజిస్ట్రార్) తప్పుదోవ పట్టించి ఏదో ఒక విధంగా మమ్ములను ఇబ్బంది పెట్టుటకు ప్రయ్నతం చేయున్నాడు. ఇది కేవలం సివిల్ వ్యవహారము అయినందున ఇది వరలో పై అధికారులందరూ సివిల్ కోర్టుకు పొమ్మని చెప్పిననూ వెళ్లకుండా, సివిల్‌లో కేసు గెలవమనే అధైర్యంతో రెవెన్యూ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మమ్ములను ఇబ్బంది పెడుతున్నాడనే విషయాన్ని ప్రజలందరికీ మరియు జిల్లా అధికారులకు యదార్థములు తెలియజేయాలనే ఉద్దేశ్యముతో ఈ ప్రకటన చేయడమైనది.

ఇట్లు
కంచర్ల శివమురళీకృష్ణ,
ఓరుగంటి ఆదినారాయణ,
జె.విష్ణువర్ధన్‌రెడ్డి,
సెల్: 8465925618.
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శంకరాపురంలో 'గడప గడపకూ'

ప్రజాశక్తి-పిసిపల్లి



ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

మండలంలోని గుంటుపల్లి పంచాయతీలోని శంకరాపురం, తురకపల్లిలో శనివారం సాయంత్రం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ హాజరయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె శ్రీనివాసరెడ్డి, ఇఒఆర్‌డి మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, సర్పంచి శేషం పేరమ్మ, ఎంపిటిసి ఆరుముళ్ల కుమారి, సొసైటీ అధ్యక్షులు పోలు జయరామిరెడ్డి, ఎంపిటిసి భూమిరెడ్డి కొండారెడ్డి, మాజీ వైస్ఎంపిపి డి మహేష్‌నాగ్, నరాల తిరుపతిరెడ్డి, పరుచూరి రమేష్, గృహసారథుల మండల కన్వీనర్ శీలం సుదర్శనం, మేకల మాల్యాద్రి, శేషం జేమ్స్, లింగాలదిన్నె నరసింహారెడ్డి పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'ను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-దర్శి: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని చందలూరు వైద్యాధికారి సురేఖ అన్నారు. శనివారం దర్శి పరిధిలోని సచివాలయం-2లో వైద్య శిబిరాన్ని మాజీ ఏఎంసీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, దర్శి పట్టణ జేసీఎస్ కన్వీనర్ కోటిరెడ్డి, ఏఎన్ఎం పార్వతి, యర్రయ్య, భాస్కర్‌రెడ్డి, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

భూసర్వేను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండలంలో భూసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కనిగిరి ఆర్‌డిఒ పి జాన్‌ఇర్విన్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సర్వే విషయంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ నాగులమీరా, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడిని కలిసిన ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి: వైసీపీ రాజ్యసభ సభ్యులు, సుప్రీంకోర్టు న్యాయవాది నిరంజన్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజలి ప్రసాద్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట మునికుమార్ యాదవ్ ఉన్నారు.

ఒరిజినల్ ఇంటి స్థలం డాక్యుమెంట్లు పోయినవి

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామానికి చెందిన మంచాల రాఘవయ్య S/o వెంకటేశ్వర్లుకు చెందిన బెంగుళూరు అర్బన్ జిల్లా, అనేకల్ తాలూకా బెండెగన హళ్ళి గ్రామము, శివప్రియనగర్‌లోని సర్వే నంబర్ 68 లోగల ఖాళీస్థలము రి.నెం.1938/11-12 గల ఒరిజినల్ పత్రములు ది:20-10-2023న లామినేషన్ నిమిత్తము ఇంకొల్లు వెళ్ళుంతుండగా ప్రయాణములో జారి పడిపోయినవి. కావున ఎవరికైన దొరికిన యెడల క్రింది మాచిరునామాకు చేర్చగలరని ప్రార్థన.

ఇట్లు
మంచాల రాఘవయ్య S/o వెంకటేశ్వర్లు
H.NO: 3-4 నాగండ్ల (గ్రామము & పోస్టు).
ఇంకొల్లు (మం) బాపట్ల జిల్లా
సెల్: **8328611220.**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: ONGOLE

DISPUTE NO- 15/2023

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) ..... DISPUTANT

Vs

1)SATYANARAYANA SRI RAM S/o VELUGOND RAMAIAH aged about 48 years, R/o GANGADEVPALLI (village), DONAKONDA (mandal) PRAKASAM (dist) Cell No: 7288831287.
2)SANE SRINIVASULU S/o THIRUMALAIAH, aged about 45 years, R/o H.No: 10-14, OBBAPURAM (village), DONAKONDA (maldal) PRAKASAM (dist) HE IS WORKING AS A TRACKMAN IN ENGINERING DEPARTMENT, DONAKONDA, Cell No: 9618619379
.... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 62,659-00/- with subsequent interest and cost and the matter stands posted to on 10-11-2023 time 10:30 A.M. for your appearance on the day you may appear personally before the Honourable Duputy Registrar of chist Ongole. Failing which the suit will be heard and determined in your absence Exparte As per law.

PLACE: Ongole

(By Deputy Registrar of ChitsOrder)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: ONGOLE

DISPUTE NO- 108/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) .... DISPUTANT

Vs

1)MULLA JAKEER HUSSEIN S/o JAINULABDIN, aged about 52 years, R/o MULLA CELL POINT-RTC BUSTAND, PODILI, PRAKASAM (dist) Cell No: 9160869869.
2)VENKATA SESHA BRAHMACHARY DODDEPALLI S/o RAMA BRAHMACHARY, aged about 45 years, R/o H.No: 35-4-61A, SITHARAMPURAM, NEAR SMAL NAGESWARA SWAMY TEMPLE, ONGOLE, PRAKASAM (DIST)
3)NALABOLU ALEXANDAR S/o PRASAD RAO, AGED ABOUT 42 YEARS, R/o H.No: 1-34, AMBEDKAR NAGAR, CHURCH, MANGAMURU (VI) SANTHANUTHALAPADU (MD) ONGOLE, PRAKASAM (DIST).
4)Smt.Nallabole Sukanya W/o Nalabolu Alexander, aged about 37 years, R/o H.No: 1-34, AMBEDKAR NAGAR, CHURCH, MANGAMURU (VI) SANTHANUTHALAPADU (MD) ONGOLE, PRAKASAM (DIST) and she is present working as a Govt employee, Jr.Assitant Agricultural department, Eluru Town. West Godavari District.
5)Ms. Nallabole Renchal D/o Nalabolu Alxander, aged about 12 years, R/o H.No: 1-34, AMBEDKAR NAGAR, CHURCH, MANGAMURU (VI) SANTHANUTHALAPADU (MD) ONGOLE, PRAKASAM (DIST)
6)Nallabole Pramod Kumar S/o Nalabolu Alexander, aged about 8 years, H.No: 1-34, AMBEDKAR NAGAR, CHURCH, MANGAMURU (VI) SANTHANUTHALAPADU (MD) ONGOLE, PRAKASAM (DIST)
.... Opponents

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 4,26,255-00/- with subsequent interest and cost and the matter stands posted to on 10-11-2023 time 10:30 A.M. for your appearance on the day you may appear personally before the Honourable Duputy Registrar of chist Ongole. Failing which the suit will be heard and determined in your absence Exparte As per law.

PLACE: Ongole

(By Deputy Registrar of ChitsOrder)

విహార యాత్రలో విషాదం..

- బైకులు ఢీకొని ఇద్దరు మృతి - మరొకరికి గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో లో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరొక యువకుడు తీవ్రంగా గాయపడిన ఘటన నంద్యాల సమీపంలోని బండి ఆత్మకూరు మండల పరిధిలోని ప్రభాత్ కాలేజ్ దగ్గర శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బండి ఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున్ కథనం ప్రకారం.. మార్టూరుకు చెందిన 10 మంది యువకులు ఐదు ద్విచక్ర వాహనాల మీద పుణ్యక్షేత్రాల సందర్శనం కోసం రెండు రోజుల క్రితం శ్రీశైలం వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి మహానందీశ్వర స్వామి ఆలయానికి వెళుతున్నారు. ఈ క్రమంలో పార్నపల్లి–ఏకోబూరు గ్రామాల మధ్య నంద్యాల నుంచి వస్తున్న బైక్ అదుపుతప్పి వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మార్టూరుకు చెందిన కరీం భాష(24), మరో బైక్ పై ప్రయాణిస్తున్న వెలుగోడు మండలం బోయ రేవుల గ్రామానికి చెందిన దేవిడ్ అక్కడికక్కడే మృతి చెందారు. మార్టూరుకి చెందిన మరో యువకుడు రఫీ తీవ్రంగా గాయపడ్డాడు. ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు గాయపడ్డ రఫీని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద వార్తను మృతుడి బంధువులకు సమాచారం ఇవ్వడంతో మార్టూరు నుంచి బంధువులు నంద్యాలకు తరలివెళ్లారు. ప్రభుత్వ వైద్యశాలలో పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన యువకులు

మార్టూరులో విషాద ఛాయలు

ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండ పుణ్య క్షేత్రాలకు వెళ్లి వచ్చే మిత్ర బృందంలో ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడటంతో స్థానిక ముస్లిమ్ కాలనీలో విషాదం చోటు చేసుకుంది. అప్పటి దాక తమ మధ్య సరదాగా గడిపిన కరీం బాషా తమ కళ్ల ముందే మృతి చెందటంతో ఆ స్నేహితులు తల్లడిల్లిపోయారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో, కార్పొరేషన్‌లలో, నగర పంచాయతీల్లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిపై పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ మేరకు మార్కాపురం మున్సిపాలిటీ ఆవరణలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో కార్మికులు శనివారం ధర్నా చేపట్టారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారాయుడు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పద్ధతిలో చాలీ చాలని వేతనాలతో సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. ఎదుగూ బొదుగూ లేకుండా పోయిందన్నారు. అప్పులతో కుటుంబాలను నెట్టుకురావాల్సి వస్తోందన్నారు. పే స్కేలు, డిఏ, ఇంటి అద్దె, గ్రాట్యుటీ, పెన్షన్ లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమిస్కిల్డ్ వేతనాలు, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి హరి, షేక్ ఇమాంసా, సలాంఖాన్, పి శ్రీను, అల్లూరయ్య, జిపి తిరుమలయ్య, శేఖర్, రషీద్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

ఎంపిపిగా వెంకటయ్య ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండల ఎంపిపిగా ముటుకుల పంచాయితీ తెల్లగట్ల గ్రామానికి చెందిన కందుల వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం శనివారం పుల్లలచెరువులోని మండల పరిషత్ సమావేశపు భవనంలో జరిగింది. ఎంపిపిలుగా ముగ్గురికి అవకాశం కల్పిస్తూ మొదటి రెండు సంవత్సరాలు ఎంపిపిగా మందా లాజరు, మరో రెండు సంవత్సరాలు ఎంపిపిగా కందుల వెంకటయ్య, చివరి ఒక సంవత్సరం ఎంపిపిగా లింగంగుంట్ల రాములు బాధ్యతలు చేపట్టేలా మంత్రి సురేష్ నిర్ణయించారు. ఆ నిర్ణయం మేరకు మందా లాజరు రెండు సంవత్సరాలు పదవి కాలం పూర్తి కావడంతో ఆయన పదవికి రాజీనామా చేశారు. దీంతో కందుల వెంకటయ్య మరో రెండు సంవత్సరాలు ముందస్తుగా నిర్ణయించుకున్న విధంగా ఎంపిపిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ పుల్లలచెరువు మండల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తానని తెలిపారు. దళితులకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాలకు లొంగి మండలానికి చెడ్డ పేరు తీసుకురానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోగోలు వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు లింగంగుంట్ల రాములు, మాజీ ఎంపిపి మోర్తల సుబ్బారెడ్డి, తహశిల్దారు దాసు, వైసీపీ

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని ఎర్రఓబనపల్లి శివారులో పేకాట ఆడుతున్న ఇద్దరిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.2,500 నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

3న జిల్లా సదస్సును విజయవంతం చేయండి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కష్టా జలాల పున్నపంపిణీపై కేంద్ర ప్రభుత్వ గజిట్ నోటిఫికేషన్, ప్రకాశం జిల్లా భవిష్యత్తు, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు నికరజలాల సాధన, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై నవంబర్ 3న మార్కాపురంలోని పూలసుబ్బయ్య భవన్ జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బాచావత్ ట్రిబ్యునల్ 811 టిఎంసిల కష్ణానది జలాలను కేటాయించిందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కష్ణ నీటి వివాదం సష్టించి రానున్న తెలంగాణ ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందాలనే కుట్ర పూరితమైన నిర్ణయాన్ని మోడీ సర్కారు చేసిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితుల్లో లేకపోగా తెలంగాణ ప్రభుత్వంతో లాలూచీ పడినట్లుగా అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అందులోను ప్రకాశం జిల్లాను రక్షించుకోవాల్సిన తక్షణ అవసరం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టిసిఎస్ చెన్నయ్య, కష్ణగౌడ్, బాణాల రామయ్య, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, విశ్వరూపాచారి, తదితరులు పాల్గొన్నారు.

'నో యాక్సిడెంట్ డే'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి శనివారం జిల్లాలో నిర్వహించే "నో యాక్సిడెంట్ డే" కార్యక్రమాన్ని జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా/బ్లాక్ స్పాట్స్ లలో పోలీస్ సిబ్బంది, అధికారులు విధులు నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలు, మోటారు వాహనాల చట్టాల గురించి వాహన చోదకులు, ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్న ప్రదేశాలలో రేడియం స్టిక్కర్ అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్‌లను ఏర్పాటు చేశారు.



మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

138 మద్యం బాటిళ్లు, ద్విచక్రవాహనం స్వాధీనం

ప్రజాశక్తి అద్దంకి

అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పట్టణంలోని కలవకూరు రోడ్డులో శుక్రవారం రాత్రి ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని, ద్విచక్రవాహనంను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సిఐ బి రమేష్ బాబు తెలిపారు. వివరాలు మేరకు ఎస్ ఐ యం వెంకటేశ్వర్లు, విధులు నిర్వహిస్తున్న సమయంలో కలవకూరు రోడ్డులో అక్రమంగా మద్యాన్ని ద్విచక్రవాహనంపై తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ, సిబ్బంది ఆ ద్విచక్రవాహనాన్ని వెంబడించడంతో మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి వాహనాన్ని, మద్యం వదిలి పారిపోయాడు. మొత్తం 138 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని ద్విచక్రవాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ద్విచక్రవాహనం నంబర్ ఆధారంగా పరిశీలించగా పునాటి హరీష్ పేరుతో ఉన్నట్లు వెల్లడించి కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

అనుమానస్పద స్థితిలో ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా పిట్లలవాని పాలెం మండలంలోని సంగుపాలెంకోడూరు గ్రామంలో ఓ మహిళ ఇంటి ముందు పడి ఉన్న ఏఎస్ఐ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అనుమానస్పదంగా మృతి చెందిపడి పడి ఉన్న మృతదేహం కొరిసపాడు ఏఎస్ఐ మరియదాసుగా శనివారం చందోలు పోలీసులు గుర్తించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల సమయంలో మృతదేహాన్ని స్థానికులు గమనించారని సమాచారం. చందోలు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పని పనిచేసిన మరియదాసు కొరిసపాడు ఏఎస్ఐగా బదిలీ అయ్యారు. ఆ తర్వాత అతను చందోలు రాలేదు. తాజాగా అదే స్టేషన్ పరిధిలోని సంగుపాలెం కోడూరులో మరియదాసు విగతజీవిగా పడి ఉన్నాడు. దీనికి సంబంధించిన వివరాలకు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చందోలు ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఎఎస్ఐ మరియదాసు

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-కొండపి

పేకాట శిబిరంపై సెబ్ అధికారులు దాడి చేసిన సంఘటన కొండపి మండలం పెరిదేపి గ్రామ శివారులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్లగా పెరిదేపి గ్రామ శివారులో ముగ్గురు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సింగరాయకొండ సెబ్ అధికారులు ఎస్ఐ దయాకర్ ఆ ప్రదేశానికి వెళ్లారు. పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రూ.8450 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ అధికారులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా, దంపతులకు గాయాలు

ప్రజాశక్తి-దొనకొండ

ఆటో అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో దంపతులకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని రుద్రసముద్రం గ్రామ సమీపంలో శనివారం జరిగింది. అందిన వివరాల మేరకు.. వినుకొండకు చెందిన గోపి, పద్మ దంపతులు మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలోని బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యంలో పాల్గొనేందుకు గోపి భార్యను ఆటోలో తీసుకొని వస్తున్నాడు. ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడడంతో పద్మకు తీవ్ర గాయాలు కాగా గోపికి స్వల్ప గాయాలయ్యాయి. 108లో ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఇరువురిని మార్కాపురం వైద్యశాలకు తరలించారు.

పోలీస్ ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా మెగా వైద్య శిబిరం : ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం బాపట్ల పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను పరీక్షించడానికి ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది. రమేష్ హాస్పటల్, ఇతర వైద్యుల సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 8 మంది నిష్ణాతులైన వైద్యులు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కావలసిన మెడిసిన్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలీస్ సిబ్బందిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ఎంతో ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమని, 24 గంటలు విధులు నిర్వహించవలసి వస్తుందని, ఎక్కడ, ఏ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని అక్కడ శాంతిభద్రతలను పరిరక్షించాల్సి ఉంటుందన్నారు. మెగా వైద్య శిబిరంలో పాలుపంచుకున్న రమేష్ హాస్పిటల్ బందానికి, ఇతర వైద్యులకు ఎస్పీ కతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళల కషి చేస్తామన్నారు. శిబిరంలో వైద్యులు డాక్టర్ తేజస్విని, అజయ్ క్రాంతి, మహేందర్, సతీష్, విద్యాసాగర్, ఖైరున్నీసా బేగం, రాఘవేంద్ర, శ్రీనివాసరావు వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి, ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్.బి సిఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ.ఎల్.మన్మధరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్‌నాయక్, హోంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల పట్టణ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసులు పాల్గొన్నారు.


వైద్య శిబిరం పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

పోలీసుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - బాపట్ల

పోలీసుల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా స్థానిక టిటిడి కల్యాణ మండపంలో పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలకు ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. రమేష్ హాస్పటల్, ఇతర వైద్యుల సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 8మంది నిష్ణాతులైన వైద్యులు పరీక్షలు చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. వైద్య పరీక్షలు చేయించుకుంటున్న పోలీస్ సిబ్బందిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శిబిరంలో వైద్యులు డాక్టర్ తేజస్విని (కార్డియాలజీ), అజయ్ క్రాంతి, మహీందర్ (జనరల్ మెడిసిన్), సతీష్ (ఆర్థో), విద్యాసాగర్, ఖైరున్నీసా బేగం, రాఘవేంద్ర (దంత వైద్య నిపుణులు), శ్రీనివాసరావు (నేత్ర వైద్యం), నిపుణులతో పాటు ఏఆర్ డిఎస్పి ఎండిహెచ్ ప్రేమ్ కుమార్, ఎస్‌బి సిఐ వి సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మధరావు, వెల్ఫేయిర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, హోంగార్డ్ ఆర్ఐ ఎల్ గోపీనాథ్, పట్టణ సిఐ యు శ్రీనివాసులు పాల్గొన్నారు.


చెకుముకి పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెవివి నేతలు

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థుల మేధస్సును పెంచి వారిని తీర్చిదిద్దేందుకే జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తుందని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు అన్నారు. స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సైన్స్ సంబరాల గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. జెవివి చెకుముకి సైన్స్ సంబరాల ప్రతిభా పరీక్ష పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 జనవరి 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు గవిని నాగేశ్వరరావు, జి సూరిబాబు, కుర్రా శ్రీనివాసరావు, కె మాల్యాద్రి, ఎన్ రాజేష్, షేక్ జానీ భాషా పాల్గొన్నారు.


దర్శకుడు రావిపూడి నివాసంలో భగవత్ కేసరి టీం సందడి

'భగవంత్ కేసరి' టీమ్ సందడి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని కుమ్మరపాలెం గ్రామంలో భగవంత్ సినిమా బృందం శనివారం పర్యటించారు. హీరో బాల కృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాకి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఆ సినిమా బృందం సక్సెస్ మీట్ జరుపుకుంటూ అన్ని కేంద్రాలు తిరుగుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా విశాఖపట్నం నుండి తిరుపతి వెళుతూ దర్శకుడు తన సొంత గ్రామమైన కుమ్మరపాలెం గ్రామం వచ్చారు. గ్రామానికి వచ్చిన అనిల్ రావిపూడిని ఆయన అభిమాన సంఘం అధ్యక్షుడు కృపారావు కలిసి అభినందనలు తెలిపారు. బృందంలో మురళి ధర్, శ్రీనివాస్, నిర్మాత హరీష్ పెద్ది, రచయిత ఆదినారాయణ, హీరోయిన్ శ్రీలీల ఉన్నారు.

రైతులకు సాగునీరు అందించాలి

మండల సర్వసభ్య సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో కొంమ్మమూరు కెనాల్ పూర్తిగా అడుగంటిపోయి రైతులకు సాగునీరు అందడం లేదని, దీనివల్ల వరి నాట్లు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కనీసం ఐదు రోజులకు ఒకసారైనా రైతులకు సాగునీరు అందించి వ్యవసాయానికి తోడ్పడాలని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నీరు కట్టు వాసు బాబు అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ నీరుగట్టు వాసు బాబు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వివిధ శాఖల అధికారులు ఆయ శాఖలకు సంబంధించి పనులను వివరించారు. మండలంలోని కుంకలమర్రు నుంచి స్వర్ణ, కారంచేడు, సంతరావు వరకు ఉన్న కొమ్మమూరు కెనాల్ పరిధిలోని రైతులకు నీరు రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతారని అన్నారు. వారబందీ పద్ధతిలో కనీసం ఐదు రోజులకు ఒకసారైనా సాగునీరు ఇవ్వాలని సభ్యులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి నీరుకట్టు వాసుబాబు

కోరారు. దీనిపై ఎంపీపీ వాసు బాబు మాట్లాడుతూ రైతులకు సాగు నూరి విషయంపై నియోజకవర్గ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నీటిపారుదల శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో సాగునీరు అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. కారంచేడు 2వ ఎంపిటిసి యార్లగడ్డ అక్కయ్య చౌదరి, కారంచేడు జడ్పిటిసి యార్లగడ్డ రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ కారంచేడు పంచాయతీలో గతంలో ప్రత్యేక అధికారులున్న కాలంలో రూ.80లక్షలకుపైగా నిధులు దుర్వినియోగం జరిగిందని అన్నారు. అలాగే పంచాయతీ ఎన్నికల అనంతరం కూడా పంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగాయని, దీనిపై విచారణకు ఆదేశించాలని కోరారు. ఉద్యానవన శాఖ అధికారి అలేఖ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం నీటి సౌలభ్యం తక్కువగా ఉండటం వలన రైతులు వ్యవసాయాన్ని తగ్గించి చేసుకోవాలని సూచించారు. కొమ్మమూరు కెనాల్ కింద సాగు చేస్తున్న రైతులకు కనీసం ఐదు రోజులకు ఒకసారైనా నీళ్ల ఇవ్వాలని, కారంచేడు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని, నీటి అవకాశాన్ని బట్టి రైతులు పంటలు సాగు చేసుకోవాలనే మూడు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఐసిడిఎస్ అధికారి తిరుమలశెట్టి ఝాన్సీ, నీటిపారుదల శాఖ అధికారి అరుణకుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారి కార్తీక్, ఎఒ సుధీర్ బాబు, వివిధ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

'మోటూరి'కి అడ్డుగా టిడిపి బ్యానర్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సిపిఎం జాతీయ నాయకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు స్వగ్రామం మండలంలోని వెల్లటూరు కావడంతో గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రత్యేకంగా మోటూరుపాలెం పేరుతో ఓ బజారు కూడా ఉంది. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహానికి ముందుగాని ఎలాంటి ఫ్లెక్సీలు, ఇతర వస్తువులు అడ్డుపెట్టిన దాఖలాలు లేవు. కానీ పేదలు, రైతుల పక్షాన పోరాడిన జాతీయ నాయకులైన కామ్రేడ్ మోటూరు హనుమంతరావు విగ్రహాన్ని గ్రామస్తులు గౌరవించాల్సింది పోయి విగ్రహం కనిపించకుండా టిడిపి నాయకులు పెద్ద బ్యానర్ను ఏర్పాటు చేశారు. అడ్డుగా పెట్టడం పట్ల


మోటూరు విగ్రహానికి అడ్డుగా పెట్టిన టిడిపి ఫ్లెక్సీ

పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీని కారణంగా గ్రామంలో మోటూరు హనుమంతరావు విగ్రహం ఉన్నట్లుగా కనిపించకుండా పోతుంది. సంబంధిత అధికారులు, బ్యానర్ ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు చొరవ చూపి తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.


సమావేశంలో డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ విజయమ్మ

గర్భిణులకు వైద్యం అందించాలి

ప్రజాశక్తి - బాపట్ల

జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి గర్భవతులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయాలని జిల్లా వైద్య శాఖ అధికారి ఎస్ విజయమ్మ సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో పిహెచ్‌సి వైద్యాధికారులతో ఆమె సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. పుట్టిన ప్రతి శిశువుకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు చేయాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు చేయాలన్నారు. గర్భవతులు ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే కాన్పుకు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డిఆర్ టి వెంకటేశ్వర్లు, ఎస్ఓ టి వేణు, పి నాగార్జున పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'తో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - రేపల్లె

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైసీపీ ఇంచార్జీ కనపర్తి రవికిరణ్ తెలిపారు. మండలంలోని పేటేరు పంచాయతీలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడే వారిని గుర్తించి ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడేవారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో వైసిపి నేతలు, డాక్టర్లు

పర్చూరు : మండలంలోని గొల్లపూడి గ్రామంలో 350మందికి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరంలో ఉచిత వైద్య సేవలు అందించారు. డాక్టర్ మైత్రేయి, గౌతమ్, అనీల్, వెంకటేష్, నాగరాజులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వి ప్రద్యుమ్నకుమార్, విస్తరణ అధికారి ఎ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి వై రామకృష్ణ పాల్గొన్నారు.


హాస్పిటల్‌లో జన్మదిన కేక్ కట్ చేస్తున్న వెంకటేష్

వెంకటేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చీరాల

వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు జన్మదిన వేడుకలను హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో వెంకటేష్ గాయపడి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే శనివారం ఆయన పుట్టినరోజు సందర్భంగా చీరాల నుండి హైదరాబాదుకు చేరుకున్న వెంకటేష్ అనుచలు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

చెయ్యని నేరానికి చంద్రబాబుకు జైలు

ప్రజాశక్తి - కారంచేడు

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం, ముందు చూపు తెలిసిన ఎవరైనా చంద్రబాబుకు పాదాభివందనం చేస్తారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పోతినవారిపాలెంలో మన పల్లెకు మన ఏలూరి పాద యాత్ర శనివారం నిర్వహించారు. చేయని నేరానికి చంద్రబాబు జైలు శిక్ష అనుభవిస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లిస్తుందని హెచ్చరించారు. నిలువ నీడలేని రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. రాష్ట్రం మళ్ళీ గాడిలో పడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. పోతినవారిపాలెం వ్యవసాయ ఆధారితమైన ప్రాంతం అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మిగిలిన పనులను పూర్తి చేసే బాధ్యత తనదేనన్నారు. పాదయాత్రలో టిడిపి మండల అధ్యక్షులు తిరుమలశెట్టి


ఎంఎల్ఎ ఏలూరికి హారతులతో మహిళల స్వాగతం

శ్రీహరి, సర్పంచి పోతిని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చీరాల : టిడిపి బలోపేతానికి కృషి చేస్తూ నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేరాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య కార్యకర్తలను కోరారు. కొత్తపేట బైపాస్ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. వైసిపి అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆలోచింపజేయాలని కోరారు.

పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్


సెక్రటరీ మోహన్‌బాబు

ఇంకొల్లు పంచాయతి కార్యదర్శి మోహన్‌బాబు సస్పెండ్ అయినట్లు ఎంపిడిఓ ఆర్‌వి రాజ్యలక్ష్మి తెలిపారు. పంచాయతి నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్‌కు వార్డు సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇఓపిఆర్ అండ్ ఆర్‌డి ఎ శ్రీనివాసరావును విచారణ చేయాలని ఆదేశించారు. ఫోర్జరీ సంతకాల పేరుతో సమావేశాలు నిర్వహించటం, సిబ్బంది జీతాలు దుర్వినియోగం, నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు మోహన్‌రావును సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్, పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని యూనియన్ నగరవర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన కోరారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నగరంలోని నాలుగు మస్టర్ పాయింట్లు వద్ద శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరామ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మున్సిపల్ కార్మికులు సుమారు 40,000 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారన్నారు. వీరందరికీ నామమాత్రపు వేతనాలతో ఉద్యోగ భద్రత లేక చాలీచాలనీ వేతనాలతో జీవితాలు గడుపుతున్నారన్నారు. వెట్టిచాకిరితో మగ్గుతున్నారని. ప్రభుత్వాలు మారుతున్న మున్సిపల్ కార్మికుల బతుకులు మారడం లేదన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన మాటలు నిలబెట్టుకోవాలన్నారు. టైం స్కేలు వేతనం, కరువు భత్యం, ఇంటి అద్దె అలవెన్స్ ,ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు, 60 సంవత్సరాలు దాటితే రిటైర్మెంట్ గ్రాడివిటీ, పెన్షను , ఐదుసంవత్సరాలకు ఒకసారి పెంచే జీతం తప్ప ఔట్‌సోర్సింగ్ కాంటాక్ట్ వర్కర్లకు న్యాయం జరగట్లేదన్నారు. కోవిడ్ కార్మికుల సమస్య అలాగే ఉందన్నారు. జీవో నెంబర్ 7 ప్రకారం వారికి రూ.15,000 వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించక పోతే రాబోయే రోజుల్లో తమతో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. **చీమకుర్తి :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు పూసపాటివెంకటరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. పిఎఫ్ ,ఇఎస్ఐ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇట్టా నాగయ్య, అల్లడి కోటేశ్వరరావు, పాలేటి ఏడుకొండలు, అత్యాల యోహాన్,పద్మ, చంటి, శివ, ఆంద్రి, గోవింద తదితరులు పాల్గొన్నారు.



ఒంగోలులో మాట్లాడుతున్న శ్రీరామ శ్రీనివాసరావు



చీమకుర్తిలో ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం : వరికూటి

ప్రజాశక్తి-టంగుటూరు

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రధాన ఉద్దేశమని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. మండల పరిధిలోనేఇ సూరారెడ్డిపాలెం సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామస్తుల నుంచి స్పందన కరువైంది.



అలంకార ప్రాయంగా ఐసిడిఎస్ స్టాల్స్

జగనన్న ఆరోగ్య సురక్ష సందర్భంగా బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు, పౌష్టికాహారం పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సూరారెడ్డిపాలెంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఎలాంటి పౌష్టికాహారం కనిపించ లేదు. అంగన్‌వాడీలు నిల్వ ఉన్న పదార్థాలను ప్రదర్శనలో ఉంచి మమ అనిపించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ, పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఎస్.ప్రసాద్ బాబు, డాక్టర్ షేక్ రెహానా, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ విజయేంద్ర, డాక్టర్ స్వరూప్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ తేళ్ళ కుసుమకుమారి, వైసిపి నాయకులు నర్రా శ్రీనివాసులు, వాసేపల్లిపాడు సర్పంచి సుబ్బారావు, అంగన్‌వాడీ, ఆశా, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పాకల విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు శింగరాయ కొండ మండలం పాకల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు డివిఎస్.ప్రసాద్ శనివారం తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో వాయల ప్రశాంత్, అండర్-17 బాలికల విభాగంలో కె.త్రిగుణ, కె.సిపోరా, అండర్-19 బాలికల విభాగంలో కె.నందిని, సిహెచ్ బ్లెస్సీ అమూల్య రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. అండర్ -19 విభాగానికి ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుంచి 6 వరకూ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు గ్రామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి. హజరత్తయ్య తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్తయ్య, ఉపాధ్యాయులు తదితరలు అభినందించారు.



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎస్‌పి

ప్రజాశక్తి-టంగుటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ అండ్ ఎన్‌సిసి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మల్లిక గర్గ్ మాట్లాడుతూ పేస్ కళాశాల విద్యార్థుల త్యాగనిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపల్ మూర్తి, స్టూడెంట్స్ డీన్ వీరాంజనేయులు, ఎఒ రమణబాబు, ఎన్‌సిసి లెఫ్టినెంట్ పథ్వీ కష్ణ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మల్లికార్జునరావు, కళాశాల విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. **కొండపి :** రక్తదానం ప్రాణదానంతో సమానమని కొండపి సర్కిల్ సిఐ పాండురంగారావు తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబింరం నిర్వహించారు. రక్తదానం సిఐ పాండురంగరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు ఎస్ఐ రాజారావు, మర్రిపూడి ఎస్ఐ శివబసవరాజు, సిబ్బంది పాల్గొన్నారు. కొండపి, మర్రిపూడి, పొన్నలూరు మండలాలల పరిదిలోని పోలీసు సిబ్బంది, ఇతరులు కలిసి 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో పండ్లు, జూస్‌ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు వైద్యురాలు డాక్టర్ రమ్య, సిబ్బంది రాణి, పావని, టెక్నికల్ సిబ్బంది నాగరాజు,పరుశురాం, కొండపి ఎఎస్ఐ జిలాని బాషా, అంకాలరావు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో రక్తదానం చేస్తున్న పోలీసు సిబ్బంది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిఎన్‌విజయకుమార్

1నుంచి బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గార్యెంటీ

మాజీ ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

నవంబర్ ఒకటి నుంచి నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ-భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ భవిషత్తు గ్యారెంటీ గుంచి ప్రజలందరికీ వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర సెక్రటరీ ఆడక స్వాములు,జిల్లా నాయకులు మన్నం ప్రసాదు, గొల్లపూడి ప్రసాదు, రాఘవ రావు, మద్దినేని హరిబాబు, జయంత బాబు, కాట్రగడ్డ రమణయ్య, మనోజ్ కుమార్, హనుమంతరావు, గంగాధర రావు,ఉన్నం సుబ్బారావు, యడ్లపల్లి రామబ్రహ్మం, గుమ్మడి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం కె.ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న చెందిన ఇద్దరు విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రశంసా పత్రాలు పంపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుసన్నకుమార్ తెలిపారు. ప్రధాని మోడీ పంపిన ప్రశంసాపత్రాలను విద్యార్థులు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాఠశాల విద్యార్థులతో పరీక్షలపై చర్చా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు డివిఎల్. నరసింహారావు పరీక్షలపై డాక్యుమెంట్ తయారు చేసి ప్రధానమంత్రి కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. అందులో భాగంగా గతేడాది పదవ తరగతి చదివిన అభిలాష్, ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న ప్రశాంత్‌కు ప్రధాని కార్యాలయం నుంచి ప్రశంసా పత్రాలు వచ్చాయన్నారు. అదేవిధంగా గతేడాది ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన ఎం.ప్రభాకర్, ఉపాధ్యాయులు డివిఎల్.నరసింహారావు, ఎస్‌కె.ముజఫర్ అహ్మద్, కె.అనూరాధ, ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు సుసన్నకుమార్‌కు ప్రశంశాపత్రాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రశంసాప్రతాలు అందుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులను పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ రాఘవేంద్రశర్మ విద్యార్థుల తల్లితండ్రులు అభినందించారు.

భూ రాబందులను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి కోట్లాది రూపాయలు విలువైన భూములు కొల్లగొట్టిన భూరాబందులను అరెస్ట్ చేయించాలని దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. తన కార్యాలయం శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్రరావు మాట్లాడారు. గతంలో జిల్లాలో ఆధిపత్యం నిలబెట్టుకోవటానికి సెటిల్‌మెంట్ చేయటం కోసం రౌడీయిజం నడిచేదని తెలిపారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రౌడీయిజం స్థానంలో పొలిటికల్ ఫ్యాక్షనిజం, ఆ స్థానంలో వైసిపి నాయకుల ల్యాండ్ కబ్జాఇజం చేస్తున్నారన్నారు. అధికారం పార్టీ ముసుగులో కొందరు ఎమ్మెల్యేలు వారి అనుచరులు వైసిపి బ్రాండ్ పేరుతో అమాయకుల భూములకు దొంగ రిజిస్ట్రేషనుట్ల చేసుకొని చేతులు మార్చి లింక్ డాక్యుమెంట్లు సష్టించి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారన్నారు. మార్కాపురంలో ఏర్పాటు చేసిన సిట్‌లో మార్కాపురం డిఎస్‌పి వీర రాఘవ రెడ్డిని తొలగించి సిబి సిఐడి ఎసిబిలో పని చేసిన దిశ డిఎస్‌పి శ్రీనివాస్ రావును నియమించాలన్నారు. రిజిస్టర్ భూములకు దొంగ డాక్యుమెంట్లు సష్టించిన సూత్రధారులకు అమ్ముడుపోయి నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసే డాక్యుమెంట్ రైటర్స్, రిజిస్టర్ కార్యాలయ సిబ్బందిని కూడా ల్యాండ్ గ్రాబింగ్‌లో అరెస్ట్ చేయాలన్నారు.

నిందితులను శిక్షించాలి

ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ



నెల్లూరు జిల్లా కావలి వద్ద కొందరు అనుమానిత వ్యక్తులు ఆర్‌టిసి బస్సు డ్రైవర్‌పై దాడి చేయడాన్ని ఎపిఎస్‌ఆర్‌టిసి నెల్లూరు జోనల్ ఛైర్ పర్సన్ బత్తుల సుప్రజారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆర్‌టిసి డ్రైవర్‌పట్ల అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తులుపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బెంగుళూరు నుంచి విజయవాడ వస్తున్న ఆర్‌టిసి సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్ బిఆర్.సింగ్‌పై పిఎన్‌సి9 1612 నంబర్ కారు డ్రైవర్, కారులోని వ్యక్తులు భౌతికంగా దాడి చేయటాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ ఘనపై ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమల దృష్టికి ఆమె తీసుకెళ్లారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న డ్రైవర్‌కు ఆమె సంఘీభావం తెలిపారు.



ఎంపిపి మోపిదేవి హరినాద్‌ను కలిసిన అంజుమన్ కమిటీ

మోపిదేవిని కలిసిన అంజుమన్ కమిటీ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఇటీవల నూతనంగా ఎన్నికైన అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పీరా, వైస్ ప్రెసిడెంట్ షేక్ సర్దార్ (మేస్త్రీ) అంజుమన్ కమిటీ సభ్యులతో కలిసి శనివారం నిజాంపట్నంలో ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబును అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబును ఘనంగా సత్కరించారు. అంజుమన్ కమిటీ ప్రతినిధులు తనను కలవడం సంతోషంగా ఉందని హరినాథ్ బాబు అన్నారు. గ్రామం పరిధిలో ముస్లింలకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంజుమన్ కమిటి మాజీ ప్రెసిడెంట్ ఖాదర్ వలీ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, గ్రామ పెద్దలు తాజుద్దీన్, నజురుద్దీన్, సలీం, ఫారూఖ్ మేస్త్రీ, మహమ్మద్ గౌస్, హుస్సేన్ పాల్గొన్నారు.

క్విజ్‌లో ఉల్లిపాలెం విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - బాపట్ల



విద్యార్థి జ్యోతిసాయి

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు టాటా కన్సల్టెన్సీ సర్వీస్ సౌజన్యంతో ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి-2023 రూరల్ ఐటి క్విజ్ పోటీల్లో నగరం మండలం ఉల్లిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశా ల విద్యార్థి పి జ్యోతిరాసాయి రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఆరుగురిలో ఒకరిగా నిలిచారని డిఇఒ రామారావు శనివారం తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మొదటి మూడు స్థానాలు నిలిచిన విద్యార్థులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుండి 23మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజ రైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రాంతీయ స్థాయి లో ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. వారి లో ఉల్లిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి పి జ్యోతిరా సాయి ఎంపికై రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు డీఈవో తెలిపారు. విద్యార్థిని డిఇఓ రామారావు, గైడ్ టీచరు పివి శ్రీనివాసరావు, హెచ్‌ఎం వై రాజేశ్వరి, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ అభినందించారు.



వైద్యశిభిరం ప్రారంభిస్తున్న ఫాదర్ మార్టిన్

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు ఆర్సిఎం చర్చి ఆవరణలో గుంటూరు సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. శిబిరాన్ని ఫాదర్ మార్టిన్ ప్రారంభించారు. క్యాన్సర్ సంబంధిత వ్యాధులకు పెదకాకాని క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు డాక్టర్ సౌమ్య వైద్య పరీక్షలు చేశారు. సాధరణ పరీక్షలను డాక్టర్ జిఎస్‌కె మూర్తి నిర్వహించారు. ఈ శిబిరంలో జిడిఎస్‌ఎస్ %డ% డబ్ల్యూఎస్ వారు 10మంది క్యాన్సర్ వ్యాధి బాధితులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున రూ.20వేల నగదును అందజేశారు. స్థానిక జ్యోతి హెల్త్ సెంటర్ సిస్టర్ సహాయరేజి మందులు అందజేశారు. కార్యక్రమంలో జిడిఎస్‌ఎస్ డబ్ల్యూఎస్ కో ఆర్డినేటర్లు కె సూరిబాబు, ఎస్ బాబ్జి, ఎన్ జ్ఞానసుందర్, స్థానిక కోఆర్డినేటర్ పి వెంకటరత్నం పాల్గొన్నారు.

సామాజిక సాధికారత చాటుకున్న సిఎం జగన్

మళ్లీ ముఖ్యమంత్రి జగనే : మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - బాపట్ల



సామాజిక సాధికార యాత్ర సభలో మంత్రి జోగి రమేష్

సామాజిక సాధికారత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. వైసిపి సామాజిక సాధికారత బస్సు యాత్రలో భాగంగా స్థానిక అంబేద్కర్ సర్కిల్లో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభకు ఎంఎల్‌ఎ కోన రఘుపతి అధ్యక్షత వహించారు. పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం నుండి చందోలు, రెడ్డిపాలెం సెంటర్, కర్లపాలెం మీదుగా బాపట్ల చేరిన వైసీపీ బస్సు యాత్రకు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సభ ప్రారంభంలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడారు. సామాజిక సాధికారత సభలో ఆయా వర్గాలు మాత్రమే ఉండాలని సూచించారు. విజయసాయిరెడ్డితో సహా మిగిలిన నేతలు అందరూ సభాస్థలిలో ఏర్పాటు చేసిన ముందు వరస కుర్చీల్లో కూర్చొని ప్రసంగాన్ని విన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ సామాజిక సాధికారతకు పెద్దపీట వేసిన ఘనత ఈ సభను చూస్తుంటేనే అర్థమవుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు, అతనికి తొత్తులుగా వ్యవహరిస్తున్న వారు ఎన్ని ప్రయత్నాలు చేసిన జగన్ మోహన్ రెడ్డికి లభిస్తున్న ప్రజా ప్రవాహాన్ని అడ్డుకోలేరని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపును ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఎంతమంది కలిసిన జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనే శక్తి ఎవరికీ లేదన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ఇది వైసిపి అడ్డా, ఇక్కడ రఘుపతిని కొనగలిగే వాడుగాని, ఓడించగలిగేవాడు గాని ఎవడూ లేడని అన్నారు. సభలో ఎంపి నందిగం సురేష్, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్సీ పోతుల సునీత, గుంటూరు టు ఎంఎల్‌ఎ మహమ్మద్ ముస్తఫా, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, ఏఎంసీ చైర్మన్ డి సీతారామిరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వైసిపి మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పాల్గొన్నారు.

జల జీవన మిషన్ సెంట్రల్ టీం పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు



తాగునీటిపై సూచనలిస్తున్న కేంధ్రబృందం ప్రతినిధులు

గత నాలుగు రోజులుగా మండలంలో పర్యటిస్తున్న జల జీవన మిషన్ సెంట్రల్ టీం పరిశీలన శనివారంతో ముగిసింది. మండలంలోని 21గ్రామాలకు 16 గ్రామాల్లో కేంధ్ర బృందం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని మినరల్ వాటర్ ప్లాంట్లను, బోర్ వాటర్‌ను పరీక్షించారు. అక్కడి ప్రజలు ఏ నీరు తాగితే మంచిదో వివరించి చెప్పారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. ఆ కేంద్రాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో, వాటి ద్వారా ప్రజలకు ఎలాంటి ఉపయోగమో, పంచాయతీలకు ఎలాంటి ఆదాయాలను సంపాదించి పెడుతుందో తెలిపారు. పారిశుద్యం సక్రమంగా నిర్వహించి అంటు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. తాగునీటి విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మినరల్ వాటర్‌లో మినరల్స్ పూర్తిగా లేకుండా పోతున్నాయని అన్నారు. మాంగనీసు, క్యాల్షియం, పొటాషియం వంటివి ఆ నీటిలో లేకపోవడం వలన ఎముకలు బలహీనపడి నడుములు, కీళ్లు, మోకాళ్ళ నొప్పులు వంటి అనేక రకాల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. బోర్ నీళ్లు తాగటం వలన మంచి మినరల్స్ ఉంటాయని అన్నారు. అందువలన ఇబ్బందులు రావని చెప్పారు. కొన్ని గ్రామాల్లో ఫ్లోరిన్ నీటిలో ఉండాల్సినంతే ఉండటం వలన ఆ నీటిని ప్రజలు వాడుకోవచ్చని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే దేశం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. ఉద్యోగులు ప్రజల పట్ల బాధ్యతగా ఉండాలని కోరారు. మండలంలోని ము ప్పవరం, కస్యాపురం, అలవలపాడు, చందలూరు గ్రామాల్లో ఈ బృందం శనివారం పర్యటించింది. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు శశి ర్ బషీర్, జగ్జీత్ సింగ్ సోది, ఎంపీడీఒ రామాంజనేయులు, ఈఓఆర్డి రాంబాబు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ విద్యాసాగర్, జిల్లా డీఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, గుంటూరు, ప్రకాశం జిల్లాల జలజీవన్ మిషన్ ప్రాజెక్టు మేనేజర్లు కిరణ్ కుమార్, సుధీర్, డాక్టర్ కె మోహనరావు, తేజ్ సంగీత్, రవి, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ఎమ్మెల్యే గొట్టిపాటి సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - మేదరమెట్ల

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సైకిల్ యాత్ర శనివారం 15వ రోజు నిర్వహించారు. కోరిశపాడు ఎస్సీ కాలనీలలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం సైకిల్ యాత్ర ప్రారంభించారు. కొరిశపాడు నుండి కుర్రవానిపాలెం, పి.గుడిపాడు వరకు కొనసాగింది. మహిళలు హారతులు పట్టి గొట్టిపాటి రవికుమార్‌కు స్వాగతం పలికారు. మార్గమధ్యంలో రైతులు, రైతు కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు కొట్టే రవీంద్ర బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంద నాగేశ్వరరావు, చెన్నుపాటి హరిబాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బోయపాటి వెంకటేష్, మందా ఆమోసు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన జెడిఎ

ప్రజాశక్తి - పంగులూరు



రైతుల పొలాలు పరిశీలిస్తున్న జెడిఎ అబ్దుల్‌సత్తార్

పంట సాగు విషయమై గ్రామంలో ఇద్దరు రైతుల మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించేందుకు జెడిఎ అబ్దుల్ సత్తార్ శనివారం గ్రామానికి వచ్చారు. పంగులూరు నుండి చందలూరు వైపు వెళ్లే రోడ్డు పక్కన తమ్మలకుంట పక్కనే ఉన్న భత్తుల సుబ్బారావు, దేవాబత్తిన వెంకటేశ్వర్లు భూముల్లో పైర్లు వేసుకునే విషయంలో తలెత్తిన వివాదంపై జెడిఎ వచ్చారు. గత 4సంవత్సరాల నుండి బత్తుల సుబ్బారావు మాగాణి సాగు చేస్తుండగా ఆ భూమిలో నీరు తన భూమిలోకి చేరి తన భూమిలో వేసిన వైరు దెబ్బతింటుందని దేవా బత్తిన వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వచ్చిన జెడిఎ అబ్దుల్ సత్తార్, తాసిల్దార్ పద్మావతి ఆ భూమిని పరిశీలించారు. అక్కడున్న పరిస్థితులను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సత్తార్ మాట్లాడుతూ బత్తుల సుబ్బారావు మాగాణి భూమి చుట్టూ మురుగు కాలువ తీసుకొని నీటిని వెంకటేశ్వర్లు చేలోకి వెళ్ళనివ్వకుండా చూడాలని సూచించారు. వచ్చే ఏడాది నుండి ఆ భూమిలో కూడా మెట్టపైర్లు వేసుకుంటే ఎలాంటి సమస్య రాదని చెప్పారు. రైతులంతా ఐక మత్యంగా ఉండాలని సూచించారు. భూ విషయాలను గ్రామాల్లోనే పరిష్కరించుకోవాలని కోరారు. అంతా అన్నదమ్ముల వలె కలిసి ఉండి భూములు సాగు చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతితో పాటు బత్తుల సుబ్బారావు, దేవా బత్తిన వెంకటేశ్వర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ జాబితా పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని నూతలపాడు, ఉప్పుటురు రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన వివిధ పంటల ఈ క్రాప్ రైతుల జాబితాను సోషల్ ఆడిట్ కొరకు ఆర్‌బికె కేంద్రాలలో ప్రదర్శించారు. సబ్ డివిజన్‌లోని నాలుగు మండలాలలో అన్ని ఆర్‌బికెలలో ఈ క్రాప్ రైతుల జాబితాను ప్రకటించారు. రైతులు అందరూ ఆదివారంలోపు జాబితాలను సరి చూసుకోవాలని అన్నారు. రైతు భరోసా గ్రామసభలలో చదివి వినిపిస్తారని ఏడిఏ మోహన్‌రావు తెలిపారు. 30న రైతుల గ్రీవెన్స్ ను సరిచేసి నవంబరు 1న ఖరీఫ్-23 ఫైనల్ రైతుల జాబితా కమిషనరేట్‌కు పంపుతామని తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు, తప్పులు ఉంటే సరి చేసు కోవచ్చన్నారు. 40శాతం సబ్సిడీ మీద రైతుకు యకరానికి 40కేజీల చొప్పున 5ఎకరాల వరకు శనగ విత్తనాలు ఇస్తామని తెలిపారు. పర్చూరు మండలానికి మొత్తం 3,885క్వింటాళ్ళు, ఇంకొల్లు మండలానికి 3,100 క్వింటాళ్ళు, కారంచేడు మండలానికి 1,020క్వింటాళ్ళు, యద్దనపూడి మండలానికి 3,500క్వింటాళ్ల సబ్సిడీ శనగలు ఇస్తామని తెలిపారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం : ఆమంచి

ప్రజాశక్తి, ఇంకొల్లు రూరల్

మండలంలోని వంకాయలపాడు, సుబ్బారెడ్డి పాలెం గ్రామాలలో గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నియోజకవర్గ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పధకాలను ప్రజలకు వివరించారు. ఆయన వెంట బండారు ప్రభాకర్, సర్పంచ్ గద్దల రత్నకుమారి, భవనం సురేష్ రెడ్డి, తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీఒ రాజ్యలక్ష్మి, ఏపిఎం టి మోహనరావు, ఏపిఓ ఎస్ రేణుక, అడపా సుధాకరరెడ్డి, భవనం రామిరెడ్డి, రామస్వామిరెడ్డి, బల రాం, ఎర్రం సుబ్బారెడ్డి, పొదిలి రాఘవ, సర్పంచ్ సురేష్ కుమార్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, కాసు పిచ్చిరెడ్డి, అంకిరెడ్డి, పి రామిరెడ్డి, రఘుబాబు, ఆకుల హేమంత్, అనిల్, బి అశోక్, గిద్యోను, రామకృష్ణ, శివనాగిరెడ్డి, శివ ఫణీంద్రరెడ్డి, అంజిరెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, తనుబొద్ది సుబ్బారెడ్డి, వీరారెడ్డి, కాసు బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

డ్రైవర్ పోస్టులకు ఆహ్వానం

ప్రజాశక్తి - చీరాల

అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీస్ 108, 104, 102వాహనాలలో డ్రైవర్లుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు 108జిల్లా మేనేజర్ పి బాలకృష్ణ శనివారం తెలిపారు. 35సంవత్సరాలలోపు ఉండి 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సోమవారం చీరాల ఏరియా హాస్పిటల్‌లోని 108 కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా మేనేజర్‌ను 8309530078, 8885107040 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

బహిరంగ చర్చకు సిద్ధమేనా?

ప్రజాశక్తి - పంగులూరు

నాలుగున్నర సంవత్సరాలుగా అధికారాన్ని వెలగబెడుతున్న జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు చేయిస్తూ, హత్యలు చేయిస్తూ ఇప్పుడు సామాజిక బస్సు యాత్రలు జరుపుతున్నారని, ప్రజలను మళ్లీ మభ్యపెట్టి అధికారాన్ని చేజిక్కించుకోవడానికేనని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు అన్నారు. దళితులు, బీసీ, మైనార్టీలపై దాడులు జరుగుతుంటే సిఎంని ప్రశ్నించలేని ఆయా సామాజిక వర్గాల మంత్రులు పేద ప్రజలకు ఏ న్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అమరావతిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గరైనా, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఇంటి దగ్గరైన ఎక్కడైనా తాను బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్ర శనివారం ముప్పవరం చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో రాజు మాట్లాడారు. ప్రజల్ని రక్షించాల్సిన ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రజలపై దాడులను ప్రోత్సహిస్తు న్నారని అన్నారు. అద్దంకిలో గొట్టిపాటి రవికుమార్‌పై సిఎం జగన్ పోటీ చేసినా ఓడిపోవడం ఖాయమని అన్నారు. టిడిపి


సభలో మాట్లాడుతున్న టిడిపి ఎస్‌సి సెల్ ఎంఎస్ రాజు

రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ బాబాయిని కూడా గొడ్డలితో నరికి చంపించిన చరిత్ర ఆయనదేనని అన్నారు. సభకు వలపర్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభలో అద్దంకి ఎఎంసి మాజీ ఛైర్మన్ నాగినేని రామకృష్ణ, మాజీ జడ్పిటిసి కర్రి వెంకట సుబ్బారావు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు కుక్క పల్లి ఏడుకొండలు, బేతపూడి సురేష్, గుర్రం ఆది శేకర్, పెడవల్లి అశోక్, అల్లం నేని ప్రభాకర్, దాసరి హనుమంతరావు గౌడ్, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, ధూపాటి ఏసోబు, రేణంగివరం మాజీ సర్పంచ్ అమర్తపూ డి ఏసోబు, స్టాలిన్, మంద ఆమోస్, గరిమిడి జగన్మో హన్‌రావు, ఎమ్మార్పీఎస్ ఆంజనేయులు పాల్గొన్నారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అనంతపురం నుండి అమరావతి వరకు టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు తలపెట్టిన సైకిల్ ర్యాలీ శనివారం మండలంలోని తిమ్మాయిపాలెం ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గరకు చేరుకుంది. అద్దంకి పట్టణ, తిమ్మాయపాలెం టిడిపి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి పూజలు చేశారు. అక్కడి నుండి బయలుదేరి అద్దంకి భవాని సెంటర్ మీదుగా కాకానిపాలెం ఎన్టీఆర్ బొమ్మ దగ్గరకు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ముప్పవరం బహిరంగ సభలో మాట్లాడారు. కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ధూపాటి ఏసోబు, మున్నంగి స్టాలిన్ మాస్టర్, చిలుకూరి దబ్రీయులు, అంగలకుర్తి అన్నమయ్య, రాధాకృష్ణ, పసుమర్తి సామ్యూల్, లక్ష్మణ్ దం, చిన్న, స్వరాజ్, వీరితోపాటు నాగినేని రామకృష్ణ, మన్నం త్రిమూర్తులు, తోకల శ్రీను, వడ్లవల్లి పూర్ణ, కాకాని అశోక్, పరిటాల పవన్, శీను, నాగరాజు, హనుమంతరావు పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి గొంతు నొక్కి బస్సు యాత్రలా?

ప్రజాశక్తి - బాపట్ల

సామాజిక న్యాయానికి గొంతు నొక్కి ఆ పేరుతో బస్సు యాత్రలు ఎలా చేస్తారని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ ప్రశ్నించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు వైసిపి మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. నా ఎస్సీ, నా ఎస్టి, నా బిసీ లంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తుందని అన్నారు. నయవంచన చేసి సామాజిక న్యాయానికి తూట్లు పొడిచి సామాజిక బస్సు యాత్రలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిరసన ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించ కుండా సెక్షన్ 30, 144అమలు లోఉంటే వైసిపీ బహిరంగ సమావేశాలకు, ర్యాలీలకు ఈ సెక్షన్‌లు ఎందుకు వర్తించవని అన్నారు. సామాజిక సాధికార బస్సు యాత్ర


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

పేరుతో వైసిపీ చేపట్టిన యాత్రకు పోలీసులే దగ్గరుండి బందోబస్తు నిర్వహిస్తున్నారని అన్నారు. నాసిరకం మద్యాన్ని ప్రభుత్వమే విక్రయిస్తూ పేద ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతుందని అన్నారు. దీంతో ఎన్నో కుటుం బాలు నిలువునా కూలిపోతున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే స్కిల్ శిక్షణ కేంద్రాలను నీరుగార్చారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన 120 పథకాలను రద్దు చేసి సామాజిక న్యాయమంటూ యాత్రలు చేసినంత మాత్రాన వైసీపీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. సమావేశం అనంతరం నల్ల బెలూన్‌లు గాలిలోకి వదిలి చంద్రబాబు అరెస్టుకు నిరసన తెలిపారు. కార్యక్రమంలో తాతా జయ ప్రకాష్ నారాయణ, సలగల రాజశేఖర్ బాబు, తోట నారాయణ, తానికొండ దయాబాబు, ఫరీద్ మస్తాన్, గుడిపల్లి సాంబశివరావు, మందపాటి ఆంధ్రేయ, పసుమర్తి యలమంద, పరిశ రమేష్ గౌడ్, సూరగాని శేఖర్, బొడ్డు గోవిందు, మోదుగుల శంకర్‌రెడ్డి, మద్దాల ముసలయ్య, తాతా చిన్నబాబు, ఖాన్, జి హనుమాన్, బుర్లె రామ సుబ్బారావు, ఐనంపూడి షాలెంరాజు, బసమయ్య, చాన్ భాష పాల్గొన్నారు.


అర్ధరాత్రి ప్రొక్లయిన్‌ను స్వాధీనం చేసుకున్న రైతులు

ఇసుక క్వారీల వద్ద రైతుల ఆందోళన

అక్రమాలపై బహిరంగ విచారణకు సిపిఎం సిద్ధం

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని కావూరివారిపాలెం ఇసుక క్వారీల్లో రైతులు ఆందోళనకు దిగారు. పంట భూములను తవ్వేస్తున్నారంటూ గత కొద్దిరోజులుగా సిపిఎం సహకారంతో రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ఇసుక అక్రమాలపై సర్వే చేశారు. నివేదిక కలెక్టర్‌కు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమార్కులు ఆర్థిక లావాదేవీలు జరిగాయని, అందుకే ఆందోళన సద్దు మణిగిందని చేసిన తప్పుడు ప్రచారంపై రైతులు, సిపిఎం నేతలు శనివారం రాత్రి ఇసుక క్వారీల వద్ద ఆందోళనకు దిగారు. తవ్వకాలను అడ్డుకున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులుకు పిర్యాదు చేశారు. అధికారులు ఎవ్వరూ స్పందించలేదు. దీంతో రైతులే ప్రొక్లయిన్‌ను అడ్డుకున్నారు. డబ్బులు ఇచ్చామన్న ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, పి కొండయ్య ఇసుక అక్రమార్కులకు ఛాలెంజ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతూ తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. అయితే ఇసుక ప్రొక్లయిన్ స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని ఈపూరుపాలెం ఎస్ఐ హామీ ఇచ్చారు. ప్రొక్లయిన్‌ను పోలీసులకు రైతులు అప్పగించారు.

వైసీపీకి అంతిమ గడియలు : టిడిపి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

వైసీపీ పాలన వెంటిలేటర్‌పై ఉందని, ఇక వైసిపికి అంతిమ ఘడియలేనని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఇసుకదర్శిలోని తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో విధ్వంసం, అరాచకం తప్ప ఏ విధమైన అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రజలు వైసీపీని తిరస్కరిస్తుండడంతో ప్రతిపక్ష ఓటర్ల తొలగింపే లక్ష్యంగా కుట్రలు పన్ని గుంప గుత్తగా ఓట్ల తొలగింపుకు ఫారం 7దరఖాస్తులు చేశారని ఆరోపించారు. వైసిపి కుట్రలను ఎండగట్టి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడు కునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పలేదని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులను వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. టిడిపితోనే రాష్ట్ర పునర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త ఓటరు ముసాయిదాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ప్రతి ఒక్క ఓటును కాపాడుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీహరి, నల్లపనేని రంగయ్య చౌదరి, పొద వీరయ్య, నాయుడు


జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎంఎల్ఏ వెంకటసుబ్బయ్య


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ ఏలూరి

హనుమంతరావు, షేక్ షంషుద్దీన్, గొట్టిపాటి వెంకటరావు, కొరటాల సురేష్, రజాక్, కాసిం, శేఖర్ బాబు పాల్గొన్నారు.

రేపల్లె : టిడిపి శ్రేణులు సంఘటితంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కోవాలని మాజీ శాసన సభ్యులు ముమ్మనేని వెంకట సుబ్బయ్య దిశానిర్దేశం చేశారు. టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. బాబును అక్రమ కేసులో ఇరికించి క్యాడర్‌ను భయభ్రాంతులకు గురిచేసి, చెల్లా చెదురు చెయ్యాలని వ్యూహ రచన చేసిన వైసిపి చర్యలను టీడీపీ శ్రేణులు తమదైన శైలిలో తిప్పికొట్టారని అన్నారు. భువనేశ్వరి బస్సు యాత్రకు విశేష సపందన లభిస్తుందని అన్నారు. రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ ఇరిగేషన్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు తురకా వీరస్వామి, టీడీపీ సీనియర్ నాయకులు జివి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి దివి రాంబాబు, టి మల్లిఖార్జునరావు, జిపి రామారావు, శివరామకృష్ణ, ఐటిడిపి పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సూర్యరాజు పాల్గొన్నారు.


పెటిఎం మిషన్లు అందజేస్తున్న నాగబాబు, జెడ్‌పిటిసి

యానిమేటర్లకు పేటీఎం మిషన్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ క్రాంతి పదం యానిమేటర్లకు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో స్త్రీ నిధి జిల్లా ఏటీఎం కాలువ నాగబాబు మాట్లాడారు. వివిధ రకాల అంశాలపై వివరించారు. ప్రభుత్వం అందజేసే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే విధంగా యానిమేటర్లు కృషి చేయాలని అన్నారు. స్త్రీ నిధి లావాదేవీలను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని మోడల్ మండలాలను ఎంపిక చేసి పేటీఎం మిషన్లు అందజేస్తుందని తెలిపారు. వాటి ద్వారా ఎలాంటి అవకతవకలు లేకుండా చేయటానికి వీలు కలుగుతుందని అన్నారు. జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి చేతుల మీదగా పేటీఎం మిషన్లను అందజేశారు. జడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల సమైక్య అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఏపిఎం జి శ్రీమన్నారాయణ, సీసీలు రజని, ఆనోక్, సాంబయ్య, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఎస్ఐ

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి, ఇంకొల్లు రూరల్

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబేటింగ్ పోటీలు నిర్వహించారు. స్థానిక జెడ్‌పి హై స్కూల్‌లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు మహిళల సంరక్షణ, లైంగిక వేధింపులనుండి బాలికల రక్షణ, సైబర్ నేరాల నుండి ఎదుర్కోవడం అనే రెండు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 116 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 10 మంది మెరుగైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డిబేటింగ్ పోటీలో 50మంది పాల్గొన్నారు. వారిలో 10మందికి బహుమతులు అందజేశారు. ఈ రెండు పోటీలలో పాల్గొన్న 166మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక పెన్నులు బహుకరించారు. పోటీలను ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయుల సహకారంతో నిర్వహించారు. ఓపెన్ హౌస్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీసు స్టేషన్ నిర్వహణ గురించి వివరించారు.


వాల్మీకి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక శాఖ గ్రంథాలయం నందు గ్రంధ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ కవి వాల్మీకి మహర్షి 152వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి సమాజానికి చేసిన సేవలను వక్తలు కొనియాడారు.

భూ కుంభకోణంపై న్యాయ విచారణ జరపాలి



మాట్లాడుతున్న దామచర్ల జనార్ధనరావు

ఉపాధి కల్పనే ధ్యేయం : దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాలులో జనార్ధనరావు ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి వచ్చిన తరువాత ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కష్టాలకు ఓర్చి చదివిస్తే ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారన్నారు. గత నాలుగున్నర ఏళ్లలో ఒక్క జాబ్ కూడా ఇవ్వలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత మరెన్నో కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ, యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొనగా 720 మందికి నిరుద్యోగులు హాజరయ్యారు. అందులో 450 మందిని వివిధ కంపెనీలు ఎంపిక చేశాయి. ఉద్యోగాలకు ఎంపికైన వారికి దామచర్ల నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హీరో, డైకిన్, మైసెల్ కంపెనీ, హెట్రో పార్మా, తిరుమల బజాజ్, శుభం డెవలపర్స్, అపోలో, స్టార్ కంపెనీల ప్రతినిధులు, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, వెంకటేశ్వరరెడ్డి, షేక్ కపిల్ బాషా, గార్లపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలులో నకలీ స్టాంపులు, భూకుంభకోణంపై సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరపాలని, వాటిలో ప్రమేయం ఉన్న రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ఒంగోలు నగర కమిటీ సమావేశం కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.రమేష్ మాట్లాడుతూ దొంగ డాక్యుమెంట్లతో అనేకమంది మధ్యతరగతి ప్రజలను స్థలాలను కొందరు ఆక్రమించినట్లు తెలిపారు. దీంతో బాధితులు ఏమిచేయలేక అనేక ఇబ్బందులకు గురైనట్లు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

తెలిపారు. ఈ వ్యవహారంలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు అండదండలు ఉండటంతో అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించినట్లు తెలిపారు. ఆక్రమణలను పూర్తిగా వెలుగులోకి తెచ్చి అసలు దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. సిట్‌తో దర్యాప్తు చేస్తే రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉందన్నారు. అందువల్ల సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోషులను శిక్షించకపోతే బాధితులతో కలిసి పోరాటం నిర్వహిస్తామన్నారు. నగర పరిధిలోని పెళ్ళూరు చెరువులోని మట్టిని అధికార పార్టీ నాయకులు అక్రమంగా అమ్ముకోవడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మట్టి దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ పాటికే లోతుగా ఉన్న చెరువులో ఇంకా లోతు తీయడం వల్ల పశువులు కాపరులు, ప్రజలు ఆ వైపుకు వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో మట్టి తవ్వకాలు జరపకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎమ్‌డి. యాసిన్, టి.మహేష్, అత్తింటి శ్రీనివాసులు, దారా వెంకటేశ్వర్లు, ఎస్‌కె.హరికష్ణ, కొర్నెపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి రూ.25 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. చీమకుర్తి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న కె. ప్రియాంక, సిహెచ్.పవిత్రలు నవంబర్ 1 నుంచి 4 వరకూ వారణాసిలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా పి.చాందిని అథ్లెటిక్స్‌లో హ్యామర్‌త్రో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అందులో భాగంగా బూచేపల్లి నివాసంలో ఆ విద్యార్థులకు రూ.25వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి పాఠశాల పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వీరాస్వామి, పీడీ స్వరూపావాణి, ఉపాధ్యాయులు



విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న బూచేపల్లి

దాసరిసుబ్బారావు, చల్లా శ్రీను, భవాని, మున్సిపల్ కౌన్సిలర్ తప్పెట బాబూరావు, పాలడుగు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లకు 400 ఎకరాలు సేకరణ

- మూడు ప్రాంతాల్లో గుర్తింపు
- తొలివిడత రూ.30 కోట్లు నిధులు మంజూరు
- హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.పేరయ్య వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు

జగనన్న నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఒంగోలు పట్టణ లబ్ధిదారుల కోసం 400 ఎకరాలు భూమిని సేకరిస్తున్నట్లు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఇ.పేరయ్య తెలిపారు. నవరత్నాలు పథకంలో భాగంగా జిల్లా లో చేపట్టిన గహనిర్మాణ పనుల గురించి ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాటల్లోనే...



ముఖాముఖి

ఒంగోలు పట్టణంలో 15,270 లబ్ధిదారులకు గతంలో మండల పరిధిలోని యరజర్ల వద్ద లేఅవుట్లు సిద్ధం చేసాం. కోర్టు వివాదాల నేపథ్యంలో ఆ లేఅవుట్లు రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యామ్నాయంగా ఒంగోలుకు సమీపంలోని వెంగముక్క పాలెం,ఎం.అగ్రహారం, మల్లేశ్వరపురం ప్రాంతాల్లో 400 ఎకరాల భూమిని గుర్తించాం.రూ. 210 కోట్లతో భూ సేకరణ పనులు చేపట్టాం. ఈ పాటికే రూ 30 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఒంగోలు ఆర్‌డిఒ ద్వారా 72మంది రైతులకు నగదు పంపిణీ చేశారు. మరో రూ. 180 కోట్లు నిధులు మంజూరైన వెంటనే లేఅవుట్లు సిద్ధం చేస్తాం.

17,807 గహప్రవేశాలు ...

జిల్లాలో 17,807 మంది లబ్ధిదారులు అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ఏకకాలంలో గహప్రవేశం గావించడం విశేషమన్నారు. తొలిదశలో 66,925 గహాలు మంజూరు కాగా ఎస్‌సిలకు 19.శాతం,ఎస్‌టిలకు 5.76 శాతం, బీసీలకు 54.35 శాతం ,ఇతరులకు 19.98శాతం దామాషా ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. తొలి దశలో ఇప్పటివరకు 17,807 గహాలు పూర్తి అయ్యాయి. 1955 స్లాబ్ దశలో, 2407 గృహాలు రూఫ్ దశలో, 9476 గృహాలు బేస్ మెంట్ దశల్లో నిర్మాణం ఉన్నాయి.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా 7068 గహాలు..

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాలో 7068 గహాలు మంజూరయ్యాయి. పట్టణ ప్రాంతాలకు నిర్దేశించిన వీటికి సంబంధించి జిల్లా పరిధిలోని పట్టణాలు ఒడా పరిధిలో గుర్తించే ప్రక్రియలో కొంత జాప్యం జరిగింది. ఈ కారణంగా నిర్మాణం ఆలస్యంగా మొదలైంది. ఇప్పటివరకు 693 (9.5శాతం) గహాలు పూర్తి అయ్యాయి. 88 స్లాబ్ దశలో, 360 రూఫ్ దశలో, 367 బేస్ మెంట్ దశల్లో నిర్మాణం సాగుతుంది. మరో 1512 పునాది దశలో పనులు జరుగుతున్నాయి. ఎంపిక చేసిన లబ్ధిదారులలో 4648 మంది పొజిషన్లోకి వెళ్ళలేదన్నారు.

లబ్ధిదారులకు పెన్నా ఇసుక సరఫరా...

గహనిర్మాణానికి సంబంధించి ప్రతి లబ్దిదారునికి 20 టన్నుల చొప్పున అత్యంత నాణ్యమైన పెన్నా నది ఇసుక సరఫరా చేస్తున్నారు. గతంలో స్థానికంగా అందుబాటులో ఉన్న ఇసుక రీచ్ లలో తెచ్చుకునేందుకు అనుమతించాం. ఈ ప్రక్రియలో సమస్యలు తలెత్తడం వల్ల ఇసుక డిపోల ద్వారా ఇసుక అందుబాటులో ఉంచాం. ఒంగోలు, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెంలో ఇసుక డిపోలు అందుబాటులో ఉన్నాయి. గహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో సింగరాయకొండ, పొదిలి, కనిగిరి, దర్శి, దొనకొండ, పామూరు, మోక్షగుండం, గిద్దలూరు, వెల్లంపల్లి లలో ఇసుక డిపోలు అందుబాటులో ఉన్నాయి.

ఇనుము, సిమెంటు పంపిణీ..

ప్రభుత్వం ఇనుము ఫ్యాక్టరీ నుంచి కొనుగోలు చేసి ఒక్కో లబ్ధిదారునికి 480 కిలోలు ఇనుఉమ పంపిణీ చేసింది. రూ 279 చొప్పున ఒక్కో లబ్ధిదారునికి 90 బస్తాల సిమెంటు ఇస్తున్నారు.

గృహ నిర్మాణాలు ప్రారంభించని వారికి నోటీసులు జారీ..

జగనన్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద పునాది దశలో ఉన్న 17, 429 మంది, పొజిషన్‌లోకి రాని 225 మందికి నోటీసులు జారీ చేశారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో పొజిషన్‌లోకి రాని 4648 మంది లబ్ధిదారులకు నోటీసులు పంపిణీ చేస్తున్నారు.

7,799గహాల రద్దు కు ప్రతిపాదనలు..

జగనన్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం క్రింద ఎంపిక చేసిన లబ్ధిదారులకు సంబంధించి 7,799 గహాలను రద్దు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటి స్థానంలో 13,776 గహాల కోసం దరఖాస్తులు వచ్చాయి.వారిలో అర్హులను గుర్తించి ఎంపిక చేస్తారు.

పొలాలను పరిశీలించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో వర్షాభావంతో ఎండిపోతున్న వరి పొలాలను సిపిఎం ప్రతినిధి బృందం శనివారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి. కొండారెడ్డి రైతులతో మాట్లాడారు. సుమారు 400 ఏకరాల్లో మెట్ట వరి సాగుచేసినట్లు రైతులు తెలిపారు. నీరులేక పైరు ఎండిపోయినట్లు తెలిపారు. ఎకరానికి సుమారు రూ.20 వేల మేర పెట్టుబడి పెట్టినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సాగర్ జలాలను విడుదల చేసి అల్లూరు చెరువును నింపాలన్నారు. భగీరథ కెమికల్ కంపెనీ, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ నుంచి వచ్చే మురుగు నీరు సాగర్ కాలువలో కలువకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.స్వామి రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్.బాబు, స్థానిక నాయకుడు పి.శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వరి పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం బృందం